19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 15 జులై 2025


## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 14:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు -2లో

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



- ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటాలి
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మహాదేవపూర్ )జులై 14 :** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని నియోజకవర్గంలోని మహదేవ్ పూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదటగా పాఠశాల ఆవరణలో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోర్ట్స్ షూస్ లను పంపిణీ చేశారు. ఖేల్ ఇండియా కార్యక్రమంలో




భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి నియోజక వర్గానికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెస్ లను నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లు , పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూ ను తీసుకు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గం లోని పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లను పంపిణీ చేశామని తెలిపారు.మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుని సి.ఎస్.ఆర్ నిధులు సుమారు 15 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని రాబోయే రోజుల్లో గొప్ప స్థాయిలో ఎదిగి ప్రభుత్వానికి,గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చురుకుగా విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల సౌకర్యార్థం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా -2లో





## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (14) :** అరుహులైన లబ్దిదారు లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ఎమ్మెల్యే కోటాలో 138 మంది లబ్దిదా రులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రలను స్దానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అరుహులైన లబ్దిదారులకు విడుతల వారిగా మంజూరు చేయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాన న్నారు. లబ్దిదారులు పనులు ప్రారంభిం చుకోని ప్రభుత్వం ఇస్తున్న రుపాయలు 5 లక్షల అకౌంట్ ధ్వార పోందలన్నారు. ఇబ్రహింనట్నం ఎంపీడీఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోము ల లక్ష్మరెడ్డి, నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి,నేమురి సత్యనారాయణ, సంఘం సాగర్, గోఫిడి లక్పతిరెడ్డి, గుంటి దేధయ్య, మామిడి సురేష్ రెడ్డి, జెడీ సుమన్, దోం తుల తుక్కరాం, పు ప్పాల నర్సయ్య, అస తి పెద్ద రాజం,రెబ్బటీ రాజేంధర్ ,ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 14 :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు. ఈ నెల 9న నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్ష తన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేంద్ర కుమార్, గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణం గా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు.ఈ నేపథ్యంలో జర్నలిస్టులు,వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా,జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశా లను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహి స్తూ స్థానిక -2లో

## రష్మీధర్ కళాశాలలో మెహిందీ ఫెస్ట్



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 14 :** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని రష్మీధర్ తేజ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోరింటాకు ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సందన గిరి నరేశ్ మాట్లాడుతూ మన సంప్రదాయ ప్రకారం ఆషాడ మాసంలో గోరింటాకు ధరించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను ఎదుర్కొనే శక్తి గోరింటాకులో ఉన్న ఆరోగ్య గుణాల వల్ల కలుగుతుందన్నారు. కరస్పాండెంట్ రచమడుగు సంయుక్త మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని,విద్యారంగంతో పాటు కళారంగంలోనూ వారు రాణించగలిగే అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొని మెహిందీ కళల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 14 :** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్‌లో డాక్టర్ భాస్కర్ మదేకర్, రేకుర్తి నేత్ర వైద్యశాల సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 రోగులను పరీక్షించారు. 90 మందికి మోతే బిందువును గుర్తించి ఆపరేషన్ అవసరమని మొదటి విడతగా 50 మందిని సోమవారం రేకుర్తి హాస్పిటల్ కు తరలించారు. మిగిత 40 మందిని రెండవ విడుతలో రేకుర్తి హాస్పిటల్ కు ఆపరేషన్ నిమిత్తం తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జ రావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వొ జ్జల మోహన్, రంగ హరినాథ్, కట్ట శ్రీహరి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నర్సయ్య ,ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, మాజీ అధ్యక్షుడు సంగి ఆనంద్ రంగ శంకరయ్య, చిలుక రామన్న, గోపతి వెంకటేశ్వర్లు, అప్పాల లింగన్న పైడి మారుతి, డాక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 14 :** ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ అన్నారు. పట్టణం లోని మాదాపూర్ కాలనీలో ఇటీవలే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేయగా, సోమవారం విద్యార్థుల ప్రవేశాల కోసం అధికారులు, సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో 30 మంది విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వసతులు, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఇతర వసతుల గురించి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి ఇర్ఫానా బేగం, అంగన్ వాడీ టీచర్ అనసూయ, పేరెంట్స్ కమిటి సభ్యులు షేక్ అజ్గర్, రిహానా బేగం, సీఆర్పీలు సత్యనారాయణరావు, దేవేందర్, గంగాధర్, మాన్విత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 14 :** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని వెనుకబడిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా ఉంటుందిని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కృతజ్ఞత ర్యాలీ..సిరిసిల్ల పట్టంలోని నేతన్న విగ్రహం నుండి గాంధీ చౌక్ మీదగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి ఆయన కృతజ్ఞతలు. తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర.. భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల ఆకాంక్షలను రాహుల్ గాంధీ తెలుసుకున్నారని తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని ప్రజలకు మాట ఇచ్చి చేపట్టారన్నారు. కుల గణనను దేశ సామాజిక పరిస్థితులకు ఎక్స్‌రేగా రాహుల్ గాంధీ అభివర్ణించారన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కామారెడ్డి డిక్లరేషన్ చేశామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం దానికి నిదర్శనమే నేడు బీసీలకు రాజకీయ, విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కాకున్నా బీసీలకు అండగా ఉంటున్నారు. అసెంబ్లీ లో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ బిల్లు ప్రవేశ పెడితే దాన్ని నేను బలపరిచే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతం. అన్నారు. రానున్న ఎన్నికల్లో 42 శాతం బీసీ బిడ్డలు గెలవాలని ఆయన ఆకాంక్షించారు, ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారన్నారు,రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని బోడోయత్ర చేశారన్నారు. బీసీ కుల గణన చెసి రాష్టలో బీసీలు 56 శాతం ఉన్నట్లు లెక్కలు తీశారని ఢిల్లీలో లోని జంతర్ మంతర్ వద్ద కేంద్రప్రభుత్వం బీసీ కుల గణన ను 9 షెడ్యూల్లో చేర్చాలని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాటు బీసీలను బీఆర్ఎస్ బిజెపి వారు అన్ని విధాలా విస్మరించారన్నారు. బీసీలపై బీజేపీ బీఆర్ఎస్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని కుల గణన సర్వేను ఫెయిల్ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ ఈ సర్వేలో పాల్గొనలేదు ఈ విషయాన్ని బీసీ బిడ్డలు గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్కు బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు. రాజ్ నాథ్ సింగ్ కుల గణన చేయం అని కోర్టు లో కేస్ వేశారని ఆయన గుర్తు చేశారు. కానీ రాహుల్ గాంధీ దెబ్బకు కేంద్ర మోడీ ప్రభుత్వం దిగి వచ్చి కుల గణన చేస్తా అని ప్రకించారన్నారు. బీజేపీ వారు ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ చెసి 9 షెడ్యూలు లో చేర్చాలని ఆన డిమాండ్ చేశారు..బీసీలు అందరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంనికి అండగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ , ఏఎం సి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం నరసయ్య , యేల్లే లక్ష్మీనారాయణ, గోనె ఎల్లప్ప , గోలి వెంకట రమణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు దొమ్మాటి నరసయ్య ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,ముస్తాబాద్ మండల అధ్యక్షులు యేల్ల బాలెడ్డి, తంగళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోని, జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ కోమిరిశెట్టి తిరుపతి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మహిళా విభాగం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా

**మొదటి పేజీ తరువాయి...** జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటాయని,ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాల న్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టు లకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, అల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో...

**మొదటి పేజీ తరువాయి...** తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్, కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలకు దీటుగా

**మొదటి పేజీ తరువాయి...** మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా బాలికల కోసం మొట్టమొదటి సారిగా మహా దేవ్ పూర్ పాఠశాలలో సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ,విద్యాశాఖ అధికారి రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్‌పాల్గొన్నారు.

## గ్రామం మీదుగా ఫోర్‌లేన్ వద్దు



**చురకలు విలేఖరి చిగురుమామిడి జూలై 14:** హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు ఫోర్‌లేన్ నిర్మించాలని ప్రభుత?ం నిర్ణయించిన విషయం తెల్సిందే. అయితే రోడ్డు విస్తరణతో తాము ఇళ్లు కోల్పోతు న్నామని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామస్తులు అంటున్నారు. రోడ్డు విస్తరణతో ఇళ్లు పూర్తిగా కోల్పో తున్నామని, గ్రామం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కోరుతున్నారు. గ్రామం మీదుగా రోడ్డు వద్దంటూ ఇటీవల హుస్నాబాద్ - కరీంనగర్ రహదారిపై ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. తాజాగా సోమవారం సుందరగిరి గ్రామంలోని రైతువేదికలో సమావేశమై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఇందులో రోడు? విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులం దరూ హాజరై గ్రామం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. రోడ్డు విస్తరణతో రూ.లక్షలు వెచ్చించి కటు?కున్న ఇళ్లు కోల్పోతామని, తమకు ఆధారమే లేకుండా అవుతుందని తెలిపారు. తమ ఆవేదనను గుర్తించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఇళ్లు కోల్పోతున్న ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో....

# జనరల్ స్థానాల్లో వారే పోటీ చేసేలా అవకాశం కల్పించాలి

**-మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డి**



**చురకలు విలేకరి జగిత్యాల జులై (14) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ కేటగిరికి కేటాయించిన స్థానాల్లో కేవలం జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మపురి సింగిల్ విండో మాజీ చైర్మన్ కటారి శ్రీనివాస్ రావు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని చెబుతూ ఈ విషయంలో ఆర్డినేన్స్ తీసుకురావడానికి చేస్తున్న చర్యలను వారు అభినందించారు.సోమవారం శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డి లు మాట్లాడుతూ... జనరల్ కు కేటాయించిన సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసే ఆర్డినేన్స్ లో జనరల్ అభ్యర్థులకు కూడా ఆర్డినేన్స్ లో పొందుపర్చాలని సీఎం ను కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కేటాయించిన స్థానాల్లో ఆ సామాజిక వర్గం అభ్యర్థులు కాకుండా వేరే పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపర్చగా ఇప్పుడు ప్రభుత్వం ఆర్డినేన్స్ తేనుండగా జనరల్ స్థానాల్లో వేరే సామాజిక వర్గాలు పోటీ చేయకుండా వారే పోటీ చేయడానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డిలు కోరారు.బీసీలకు 42 శాతం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మేము వ్యతిరేకంకాదని చెబుతూ మా అభ్యర్థనను పరిగణలోకి తీసుకోవాలని వారు సీ ఎం ను అభ్యర్థించారు.

# కరుస్తున్న కుక్కలు పట్టించుకోని అధికారులు...

**-రోజు రోజుకు పెరుగుతున్న కుక్కకాటు కేసులు**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి జులై 14 :** హెూకుక్కలు బాబోయ్ కుక్కలు.. పగలు రాత్రి అనే తేడా లేకుండా కాలనీ, వార్ లో,మెయిన్ రోడ్లలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దాడితో పిల్లలు, పెద్దలు బెదిరిపోతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వందకు పైగా కుక్క కాటు కేసులు నమోదు అయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డ్, ఉస్మాన్ పుర ఒకరికి దుబ్బా వాడ లో ఇద్దరు పిల్లల్ని కుక్కలు భయంకరంగా కరిచాయి.రాత్రి, పగలు అనే తేడా లేకుండా వదుల సంఖ్యలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఏ వీధి చూసిన కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి. ఉదయం వాకింగ్ వెళ్ళేవారు, స్కూల్ కు వెళ్ళే చిన్నారులపై, బైకులపై వెళ్లే వారి వెంట పడి తరుముతున్నాయి. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తోందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చిన్నపిల్లలపై దాడి చేసి కరుస్తున్నటు వంటి కుక్కల విషయమై ఆలోచించి కుక్కల బారి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 14 :** మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వావిలాల జగదీష్ టై, బెల్టు పంపిణి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ లిఫ్ట్ చెర్మెన్ వావిలాల ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్, వెంగళదాస్ శ్రీనివాస్, చంద శ్రీనివాస్, కదారి సంపత్ రెడ్డి,పోడేటి దేవయ్య, బొమ్మకంటి సంతోష్, కుమ్మరి నవీన్, కాళ్ళ రాయనర్స్,బిసగోని కొమురయ్య, బండపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సామాగ్రి విరాళం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 14 :** తుమ్మెనాల ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎస్సి 2012-13 విద్యార్థులు సుమారు 25వేల రూపాయల విలువగల టేబుల్స్,కుర్చీలు, విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల మౌలిక సౌకర్యాల కల్పన కొరకు పూర్వ విద్యార్థులు ముందుకు విరాళం గా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ ఉపాధ్యాయులు కాసర్ల రమణ, పెండ్యాల రాజేష్, శిరీష, లక్ష్మి పాల్గొన్నారు.

## తుర్కకాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 14 :** మెట్‌పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఐఎం కరీంనగర్ పార్టీ ప్రెసిడెంట్ పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఏఐఎంఐఎం జగిత్యాల జిల్లా అధ్యక్షులు యూనస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షులు రఫీక్ మెట్పల్లి అధ్యక్షులు మహమ్మద్ అఖిల్ కు తుర్క కాశకుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఉపాధ్యక్షులు సయ్యద్ హుసేన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ జహంగీర్ ముఖ్య సలహాదారు సయ్యద్ అలీమ్ తురక కాశీనగర్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ సదుల్లా నాయకులు షేక్ హుస్సేన్ సయ్యద్ గోరేమియా వినతి పత్రం అందించారు. ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ మాట్లాడుతూ కాశకులానికి గత 75 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం గుర్తించలేదని, భారతదేశంలో అతి బీద కులం తురక కాశ కులమని, ఈ కులాన్ని గుర్తించి బండ కొట్టే తురక కాశులు ఎక్కడ బండ రాళ్లు ఉంటే అక్కడగుట్టల్లో బండలు కొడుతూ జీవనం గడుపుతున్నారని, తమ తురక కాశ కులాన్ని గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి మమ్ముల్ని ఆదుకోవాలని వినతి పత్రం అందించగా తప్పకుండా తమ కులానికి మద్దతు ఇచ్చి అధికారం లో ఉన్న ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఓవైసీ తో మాట్లాడి పార్లమెంటులో తుర్క కాశకులం గురించి ప్రస్తావించే విధంగా మాట్లాడతానన్నారు. శాసనసభలో కూడా చర్చించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి తూర్కాశ కులానికి ఎంఐఎం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## గంగపుత్ర సంఘానికి ప్రొసీడింగ్ పత్రాల అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘానికి ప్రొసీడింగ్ పత్రలను ఇబ్రహీంపట్నం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బాయి లింగారెడ్డి గంగపుత్ర సంఘస్తులకు సోమవారం అందచేశారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి నిదుల నుండి రుపాయలు 4లక్షల ప్రొసీడ్ పత్రలు అందచేసి మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ నిదుల నుండి మరి కొన్ని నిధులు మండలానికి మంజూరు చేస్తానని హమి ఇచ్చినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేష్, బీజేపీ నాయకులు మహేందర్, గంగపుత్ర సంఘస్తులు ఆర్మూర్ శంకర్ ,నూతికట్టు గంగాధర్ వాల్గొట్ నరేష్,కూనింటి నరేందర్,కల్లెడ రాజశేఖర్ ,కల్లెడ సాయికుమార్ ,తోపారపు ప్రవీణ్ ,జింక నరేష్ ,జింక గంగాధర్ ,పళ్ళికొండ శివ ,జింక బాలకృష్ణ ,దుబ్బాక గంగ ప్రసాద్ ,తోపారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మార్పు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జులై 14 :** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ హిందూ స్మశాన వాటికలో గోడలపై రాస్తున్న వాల్ పెయింటింగ్ మరియు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో శివుని రూపంలో ఉన్న చిత్రాలు మరియు వాక్యాలు వ్రాయటం జరుగుతుందని తెలిపినారు మరియు అన్ని స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాశిగాంలో సిసిరోడ్డు పనులు ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగాం గ్రామ ఎస్సి కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసిప్రారంభించారు.రాష్ట్రఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు 5,లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి తెలిపారు. తమ కాలనీలో సిసి రోడ్డు నిర్మిస్తున్నందుకు మంత్రి అడ్లూరికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేరుగు మురళి గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,బందెల ఉదయ్ గౌడ్, గోపతి నరేష్, గుండాటి సందీప్ రెడ్డి,బరుపటి జనార్దన్, వెలగం దుల సంతోష్, కోటి రవి,కంటెం రాజు, గుర్రాల శ్రావణ్ రెడ్డి,గాజుల విజయ్,బరుపటిసురేష్,గెల్లు శ్రీనివాస్, వేముల ప్రవీణ్, మ్యాకల సంతోష్,శ్రీనివాస్, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 14 :** దీర్ఘకాలంగా పరిష్కారం కాని ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని పీఆర్టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మకంటి రవికుమార్ అన్నారు.సోమవారం పీఆర్ టీయూ టీఎస్ ఆధ్వర్యంలో రాయికల్ మండలం లోని తాట్లవాయి, అయోధ్య కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కస్తూరి బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులకు ఆప్షనల్ సెలవులు మంజూరు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యా యులకు వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, బదిలీలు, ప్రమోషన్లు, చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనాన్ని వెంటనే మంజూరు చేయాలని అన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొన్నం రమేష్,గాజంగి రాజేశం, మాడిశెట్టి వినోద్,రాజ్ మహమ్మద్, జిల్లా బాధ్యులు గుర్రం శ్రీనివాస్, దొంతి సతీష్ మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్,మండల కార్యదర్శి ఉషకోల రాము తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

### -పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**చురకలు విలేకరి, రాయికల్, జులై 14 :** బిఆర్ఎస్ పార్టీ నిజామబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితపై అనుచిత వాఖ్యలుచేసి ఆత్మ అభిమానం దెబ్బతీసిలా ఆరోపణలు చేసిన తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింతపండు నవీన్ కుమార్) పై చర్యలు తీసుకోవాలని రాయికల్ మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధీర్ రావుకు ఫిర్యాదు చేశారు.బిఆర్ఎస్ పార్టీ పక్షనా తీవ్రంగా ఖండిస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ ,ఎలిగేటి అనిల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి,మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,సాయి కుమార్,వల్లకొండ మహేష్ ,మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, నాయకులు కొల్లూరి వేణు,ఎలగందుల లింగం గౌడ్ భూక్య లక్ష్మి,శ్రీరాముల సత్యనారాయణ,జానా గంగాధర్, ప్రశాంత్ రావు, అడేపు కృష్ణ,చాంద్ పాషా,బాబ్లు, హరీష్, తిరుపతి,వినోద్, రాంచంద్రం, మహేష్,అజ్జు, కుమార్, చంద్రయ్య, దారవత్ శ్రీను, రజినికాంత్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు గైర్హాజరు



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 14 :** ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరీక్షించేందుకు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీలు తీసుకునే అధికారులే కరువయ్యారు. ప్రజావాణిలో అర్జీదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్దామన్న పలు శాఖల అధికారులు సమయపాలన పాటించకపోవడం, గైర్హాజరవ్వడంతో అర్జీదారులు చేసేది ఏమి లేక వెను తిరిగి వెళ్తున్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి ఒకట్రెండు శాఖల అధికారులు మాత్రమే ప్రజావాణికి హాజరయ్యారు. సర్వత్ర సమస్యలు పరిష్కరించాల్సిన పలు శాఖ ల అధికారులు హాజరు కాకపోవడంతో కుర్చీలు బోసిపోయాయి. ఇదే విషయమై సీనియర్ అసిస్టెంట్ రవి ని వివరణ కోరగా జిల్లాలో జరిగే ప్రజావాణికి తహసీల్దార్ తో పాటు మండలంలోని ఆయా మండల అధికారులు వెళు తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్, మండల పశు వైద్యాధికారి శ్రీ ప్రియా, ఆర్ఐలు రాజేశ్వరి, రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలి

### -ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 14 :** కరీంనగర్ జిల్లాలోని మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులు సిబిసిఐడి విచారణ జరిపించాలాని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లా అయినా కరీంనగర్ కేంద్రంగా జోరుగా సాగుతున్న మందు బిళ్ళల దందా ను అరికట్టాలని,నకీల మందు బిళ్ళల తయారీ ఫార్మసీ కంపనీ యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సన్నిహిత సంబంధాలు ఉండటం మూలంగానే ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకుల మేంటేన్ చేయటం మూలంగానే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహా రించారని ప్రతిఫలంగా నెలకోసారి ముడుపులు ముట్టాయన్నారు ఇదే అదునుగా భావించిన ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకులు నకీలీ ముందు బిళ్ళల దందా కొనసాగించా రన్నారు. మందు బిళ్లల ఉత్పత్తులలో నాణ్యత ప్రమాణాలు ఎప్పటి కప్పుడు పరీక్షలు నిర్వ హించాలన్నారు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే షెడ్యూల్ హెచ్,హెచ్ 1 మందు బిళ్ళలను అమ్మటానికి వీల్లేదన్నారు.దేశంలో ఫార్మా రంగానికి ఉత్తర తెలంగాణ జిల్లా అయిన కీలక కేంద్రంగా గుర్తింపు పొందినా న్నారు సంబంధిత మందుబిళ్ళల తయారికీ ముడి సరుకు రాష్ట్రంలో ఎక్కువ మోత్తం లో ఉండటాన్ని అదునుగా భావించిన ఫార్మసీ కంపెనీ లు తెలంగాణ రాష్ట్రం లో కన్నేసారన్నారు మందు బిళ్ళలు నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణ లోపించటం డ్రగ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే నకీలీ మందుల తయారీ జరుగుతుందాన్నారు ఈ తతాంగం చాలా యేళ్ళుగా డ్రగ్ ఇన్స్పెక్టర్ ల కనుసన్నల్లో నకీలి మందు బిళ్ళల రాకెట్ జరిగిందన్నారు ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మందు బిళ్ళల ధరలు పేంచి సామాన్య మధ్యతరగతి ప్రజలును వైద్యానికి దూరం చేస్తూంద న్నారు. ఇకనైన మందు బిళ్ళలు అధి కార యాంత్రంగంసరైన పర్యవేక్షణ జరుపలా న్నారు.జిల్లా కేంద్రంలో మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలన్నా రు.లేనియెడల అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హేచ్చారించారు. ఈకార్యక్ర మంలో ఏఐవైఎఫ్ నాయకులు సురేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు అంజన్న ఆలయంలో మాజీ మంత్రి కొప్పుల పూజలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ప్రసిద్ధ వీర ఆంజనేయ స్వామి ఆలయాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్,స్నేహలత దంపతులు సందర్శించారు. వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలునిర్వహించారు.ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసా దం అందజేసి ఆశీర్వదించారు.

## తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 14 :** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓ ప్రజాప్రతినిధి అయి ఉండి మహిళలను కించపర్చే విధంగా తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తేలు రాజు,ప్రధాన కార్యదర్శి అనంతులు గంగారెడ్డి, నాయకులు మల్లేశం,అంజి, గంగాధర్, జలంధర్, నరేష్,నవీన్ పాల్గొన్నారు.

## డ్రైవర్లకు డిఎం అభినందనలు





**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 14 :** జగిత్యాల ఆర్టిసి డిపోలో అత్యుత్తమ డ్రైవింగ్ లక్షణాలతో ఎక్కువగా అయిల్ ఆదా చేసిన ఆర్టిసి డ్రైవర్లు ఎం. బంగారయ్య, ఎం.శ్రీనివాస్ ను సోమవారం జగిత్యాల ఆర్టిసి డిపో మేనేజర్ కె.కల్పన అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ను ఆదా చేస్తూ డ్రైవింగ్ చేస్తున్న ఎం.బంగారయ్య, ఎం.శ్రీనివాస్ అభినందనీయమని, ఇతర డ్రైవర్లు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, రాయికల్, జులై 14 :** రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నోటు బుక్స్ లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మనేని ప్రశాంత్ రావు,అలుపట్ల లక్ష్మణ్,పూదరి వేణు,తొగరి చిన్న,బెక్కెం రాకేష్, పాఠశాల చైర్మన్ పందిరి వనిత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రెస్క్యూ సభ్యులకు శిక్షణ ప్రారంభ కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు 2 వ బ్యాచ్ ఇనిషియల్ రెస్క్యూ శిక్షణ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణకు ఆర్జీ 1,2, శ్రీరాంపూర్, మరియు భూపాలపల్లి ఏరియాలలో పని చేస్తున్న 9 మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) మహిళా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రెస్క్యూ జీఎం శ్రీ శ్రీనివాస రెడ్డి, విశిష్టా అతిధులుగా జీడికే 11 ఇంక్లైన్ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.శ్రీనివాస్,రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఇచ్చిన




ప్రేరణతో మహిళా రెస్క్యూ శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని, మహిళా రెస్క్యూ మెదటి బ్యాచ్ వారిని ఛైర్మన్ గారు హైదరాబాద్ కు పిలిపించి అభినందించి సర్టిఫికట్స్ అందజేశారని, ఈ శిక్షణ ద్వారా మహిళా ఉద్యోగులు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించే నైపుణ్యం కలిగి ఉండేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని రెస్క్యూ జీఎం కె. శ్రీనివాస రెడ్డి అన్నారు, మహిళల వినియోగ సామర్థ్యం అభివృద్ధికి, ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని వారు అన్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న దృష్ట్యా, మహిళా ఉద్యోగుల నైపుణ్యాలను రెస్క్యూ విభాగంలో వినియోగించడం ఈ శిక్షణ ద్వారా ఎమర్జెన్సీ పరిస్థితులను సమర్ధంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పొందుతారని జీడికే 11 ఇంక్లైన్ ప్రాజెక్ట్ అధికారి శ్రీ సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. మహిళ ఉద్యోగులకు 17 రోజుల పాటు ఇనీషియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రెస్క్యూ సూపరింటెండెంట్ శ్రీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ శిక్షణలో వారికి మైనింగ్ థియరీ, గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్సిస్టెన్స్ స్పెషలిజెడ్ ఎక్విప్మెంట్స్ తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ తిరుపతి, మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, సాజిద్ అలీ, మురళి, శ్రావణ్ మరియు సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనగణమన పుస్తకావిష్కరణ

**-ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బహుజనులు**

**చురకలు ప్రతినిధికమాన్ పూర్ జూలై 14 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జూలూరు గౌరీ శంకర్ రచించిన 'బహుజనగణమన' పుస్తకాన్ని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జూలూరి గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకంలో బహుజనుల యొక్క సాధక బాధకల



పైన అనాదిగా బహుజనలు పడుతున్న ఇబ్బందుల పైన సుదీర్ఘమైనటువంటి, కవితా సంపుటిని రచించి, ఈ బహుజనుల యొక్క బాధలను కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు. తరాలు మారుతున్న తలరాతలు మారని జాతులు ఏవైనా ఉన్నాయంటే అవి బహుజనులేనని ఇప్పటికైనా మన స్వేచ్ఛ స్వతంత్ర హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని,ఆయన రాసిన కవిత్వాలు రచనలు బహుజనులు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని బహుజన్ల హక్కులను చేరుకోవడానికి, ఇవి ఆయుధాలుగా ఉపయోగపడతాయని అక్షరాలను ఆయుధాలుగా చేసి పదును పెట్టి ఆయన రాసినటువంటి రచనలు ఈ బహుజనులకు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మండల మాజీ ప్రజాప్రతినిధులు కొండ వెంకటేష్, పోల్దాసరి సాయికుమార్, పెండ్లి నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, బైరి అంజయ్య గౌడ్, పల్లె నారాయణ, కుందారపు సత్యం, ఆకుల కుమార్, ఎలబోయిన రామ్మూర్తి, భూతపల్లి కిట్టు, తోట రాజ్ కుమార్, సాన సురేష్, పొట్ల శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్‌గా జాబ్.. సన్మానించిన రేపా..

**-మద్రాస్ ఐఐటీలో బీటెక్ పూర్తి చెన్నైలో జాబ్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 14 :** రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి ఇష్టంతో చదివి ఎలక్ట్రికల్స్ సాఫ్ట్వేర్‌గా జాబ్ సాధించిన యువకుని తోపాటు తల్లిదండ్రులకు రెడ్డి ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా శాలువతో సన్మానించి మెమొంటోను బహుకరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గన్న మల్లారెడ్డి శోభ




దంపతుల పెద్ద కుమారుడు సాయి కృష్ణారెడ్డి హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివి ఐఐటీలో సుమారు 1900 ర్యాంకు సాధించి మద్రాస్ ఐఐటిలో బీటెక్ పూర్తి చేశాడు. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్‌లో జాబ్ సాధించాడు. అదేవిధంగా మూడు రోజుల క్రితం మద్రాస్ ఐఐటి ఆధ్వర్యంలో బీటెక్ పట్టాను తల్లిదండ్రుల సమక్షంలో యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట రేపా సభ్యులు మోతె దేవి రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పాతూరి రామేశ్వర్ రెడ్డి, యమగొండ బాల్ రెడ్డి, నాయిని భాస్కర్ రెడ్డి, రావుల ఎల్లారెడ్డి, పారిపెల్లి రామ్ రెడ్డి, సాదు మహేందర్ రెడ్డి, గుండాడి రామ్ రెడ్డి, దొంతి అమరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో సాధారణ కుటుంబంలో నుండి మద్రాస్ ఐఐటి లో సీటు సాధించి ఉద్యోగం పొందడం సంతోషంగా ఉందని, ఇదే విధంగా తమ పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ఇబ్రహింపట్నం తహశీల్దార్‌కు సన్మాణం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వికరించిన వరప్రసాద్ ను సోమవారం మెట్ పల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,అడ్వకేట్ ఆకుల ప్రవీణ్, యువజన నాయకులు మొరపు తేజ మర్యదపుర్వక కలిసి శాలువతో సన్మాణీంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి నారీమణి అక్షరాస్యులుగా మారాలి

**-ఐకెపి ఎపిఎం శైలజ శాంతి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** ప్రతి నారీమణి అక్షరాస్యులుగా మారాలి అని ఐకెపి ఎపిఎం శైలజ శాంతి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా "అమ్మకు వందనం"అనే కార్యక్రమాన్ని గ్రామ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. చదువు రాని మహిళలకు అక్షరాలు నేర్పించి అక్షరాస్యత పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శైలజ శాంతి మాట్లాడుతూ ప్రతి స్త్రీ అక్షరభ్యాసులుగా మారి చైతన్యవంతులుగా మారాలని అన్నారు. ప్రభుత్వం గతంలో రాత్రివేళ చదువుకునేందుకు సౌకర్యాలు కల్పించిందని పేర్కొన్నారు. వేలిముద్రను విడనాడి ప్రతి ఒక్కరు తమ పేరును సంతకంగా మార్చుకోవాలని అన్నారు. విద్య ఎవరు దొంగిలించేది కాదని మనం నేర్చుకుంటే మనకే జ్ఞానం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిసి శ్రీనివాస్ వివో ఏ లు మేఘమాల, రజిత, సంధ్య, సుమ తదితరులు పాల్గొన్నారు.

# బామ్లా నాయక్ తాండకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 14 :** పాలకుర్తి మండలంలోని భామల నాయక్ తండాకు ఇందిర మైండ్ లను మంజూరు చేయాలని సోమవారం రోజున గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బామ్లా నాయక్ తండ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో 88 మంది జాబితా తయారు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎవరికి కూడా ఇందిరమ్మ గృహాలు మంజూరు కాలేదని పేర్కొన్నారు. కాగా బామ్ల నాయక్ తండ లో 100% లంబాడీలు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు మొదటి విడత జాబితా ప్రకటించలేదని చుట్టుప్రక్కల గ్రామాల్లో ఇప్పటికే ఇందిరమ్మ గృహాల నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. వెంటనే పేదవారిని గుర్తించి ఇందిరమ్మ గృహాల మంజూరి ఇప్పించాలని కోరారు. ఎల్ రజిత,బుజ్జి,ఎన్ రజిత, ఏ స్వరూప,సరిత,లావణ్య,తదితరులు వినతి పత్రం అందజేసినవారిలో ఉన్నారు.

# ప్రమాదవశాస్తు లారీ దగ్నం

**చురకలు విలేఖరి వీణవంక జులై 14 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పరిధిలోని కొండపాక గ్రామంలోని ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయం ఇసుక రిచ్ వద్ద ప్రమాదవశాత్తు ఇసుక లారీ దగ్నం ఆ సమయంలో ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలాన్ని చేరుకొని మండలం



ఆర్పేశారు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయ జరగలేదు, డ్రైవర్ ను వివరాలు అడగగా షార్ట్ సర్క్యూట్ ద్వారా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు,

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా నగర పాలక సంస్థ , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మునిసిపల్ ప్రజారోగ్యవిభాగం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి , పట్టణ ఆరోగ్య కేంద్రాలలో మలేరియా , డెంగ్యూ అనుమానిత కేసులు వచ్చినప్పుడు మునిసిపల్ సిబ్బందికి వారి నివాస సమాచారం అందిస్తే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపడ తామన్నారు.త్రాగు నీటి క్లోరినేషన్, నిలువ ఉన్న నీరు తొలగించడం, బ్లీచింగ్,స్ప్రెయింగ్, ఫాగింగ్ ,ఆయిల్ బాల్స్ వదలడం వంటి అనేక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ అంటువ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. నివాసాల మధ్యలో అపరిశుభ్రత నెలకొన్న పరిసరాల వివరాలను మునిసిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ నాయినివెంకటస్వామి, పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్యులు మానికేశ్వర్ రెడ్డి,సాదిక్ పాషా ,అహల్య, పద్మ, రమణి, దీవెన, స్నేహలత, నగరపాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్,కుమార స్వామి, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి, మెప్మా టి ఎం సి మౌనిక , సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం పనులను పరిశీలించిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 14 :** ఎల్లారెడ్డిపేట మండలం పధిర గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో పదిర రామ లక్ష్మణ పల్లే మానేరు వాగు ఒడ్డున నిర్మిస్తున్న శ్రీ మడేలయ్య స్వామి ఆలయ నిర్మాణం పనులను సోమవారం పదిర గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు పరిశీలించారు.ముస్తాబాద్ మండలం రామ లక్ష్మణపల్లె మానేరు వాగులోని బండపై శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నిర్మించి ఆలయ పూజారి చేత నిత్యపూజలు నిర్వహిస్తూ ప్రతి పండుగ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను రామ లక్ష్మణ పల్లె గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. అదేవిధం గా పదిర మానేరు వాగు ఒడ్డున పదిర రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీమడేల య్య స్వామి ఆలయాన్ని నిర్మించి అందులో శ్రీ గణపతి, శ్రీ లక్ష్మీదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి అందులో ఆలయ పూజారిని నియమించి నిత్య పూజలు చేయాలనే కృతనిత్యంతో వారు ఉన్నారు.రజక సంఘం ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని అనుకున్నట్లు రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, బి జె పి రాష్ట్ర నాయకులు కంచర్ల పరిష రాములు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, రజక సంఘం నాయకులు కంచర్ల రాజు,రజక సంఘం అధ్యక్షులు రవి,కాంగ్రెస్ పార్టీ నాయకు లు మూర్తి వెంకటేష్, వంగ మల్లారెడ్డి రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గర ఏర్పాటు చేయండి

## -ప్రజావాణిలో కలెక్టర్‌కి బిజెపి కొత్తపల్లి మండల శాఖ వినతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 14 :** కొత్తపల్లి మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లి మండలంలో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్,మండలఅగ్రికల్చర్ ఆఫీసర్,మండల విద్యాధికారి, కార్యాల యాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు.కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కారా?నాగడ్డలో,అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరికాలనీలో ఉండ డం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని,కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాల ని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పొర్తి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం బిఆర్ ఎస్ నాయకులు, స్థానికులతో కలిసి భుమి పుజచేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రుపాయలు 9.20 లక్షల తో రెండు భాగాలుగా రోడ్డు నిర్మాణం కోసం భుమిపుజ చేసి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు సున్నం సత్యం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం, తరి రామనుజం,కోత్తురి సుదకర్, దాసరి రంజిత్,అబ్బ రమేష్, పాలేపు నరహరి,అసతి నడ్పి రాజం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని కప్పతల్లి జలాభిషేకం



**చురకలు విలేఖరి వీణవంక జులై 14 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో వర్షాలు కురవాలని కప్పతల్లి ఊరిలో ఇంటింటికి తిరుగుతూ ఎస్సీ కాలనీ యువకులు ఆడారు. సకాలంలో వర్షాలు కురవ క పోవడంతో కప్పతల్లి ఆడితే వర్షాలు కురుస్తాయని ఒక ఆనవాయితీగా వస్తోంది. వర్షాకాలం సగం కాడమైన ఇంతవరకు సరైన వర్షం కురువకపోవడంతో మండల కేంద్రంలో ముందు గా నీ సోమవారం రోజునఆడడం జరుగుతుంది కప్పతల్లిపై నీళ్లు పోయడం ద్వారా వర్షాలు సకాలంలో కురుస్తాయని నమ్మకం సకాలంలో వర్షాలు పడితే రైతులకు నమ్మకం పంటలు పండుతాయని అందరు సుఖసంతో ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# ఐదు లక్షల ఎల్ఓసి మంజూరి చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 14 :** కమాన్ పూర్ మండలంలోని వీరపల్లి గ్రామానికి చెందిన నూనె నాగరాజుకు 5 లక్షల ఎల్ ఓ సి ని మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. నూనె నాగరాజు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఆసుపత్రిలో చేరారు. నిరుపేద అయిన నాగరాజు వైద్య ఖర్చుల ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఎల్ఓసి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసిని శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. దీంతో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే క్యాంపు వ్యక్తిగత సహాయకు లు హైదరాబాదులో ఎల్ఓసిని అందజేయడం జరిగింది. ఎల్ ఓ సి మంజూరు చేయించిన శ్రీధర్ బాబుకు నాగరాజు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షునిగా నవీన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి స్థానిక ఓ ప్రైవేట్ కమిటీ హాల్ లో రామగుండం ,ఎన్టిపీసి ,ఎఫ్సిఐ, అంతర్గాం ఫోటో-వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సార్వత్రిక ఎన్నికలు ఎన్టిపీసి లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ సలహాదారులు అర్శనపల్లి రాజుమాట్లాడుతూ అసోసియేషన్ ఎన్నికలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఈ ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగిందని, ఈఎన్నికల పర్యవేక్షకులుగా పెద్దపల్లి జిల్లా నాయకులు ఉండడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు గా పెద్దపల్లి నవీన్, జనరల్ సెక్రటరీ గా కావాలి నరేష్, కోశాధికారి గా బుర్ర వినయ్ సాగర్, ఉపాధ్యక్షులు గా సుందిల్ల రాకేష్, జాయింట్ సెక్రటరీ గా దెబ్బట రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మామిడి సాయి చరణ్, ఆర్గనైజర్ గా కందుగుల కుమార్ ,అసోసియేషన్ గౌరవ సలహాదారులుగా బండారి ప్రవీణ్ కుమార్,సుదమల్ల రవి, అర్శనపల్లి రాజు, కుటుంబ భరోసా ఇంచార్జి గా మెండె శంకర్ లను ఎన్నుకోవడం జరిగిందని అర్షనపల్లి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో -వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు పోగుల విజయ్, జనరల్ సెక్రటరీ మహ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జి సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రామగుండం, ఎన్టిపీసి ,ఎఫ్సిఐ, అంతర్గాం ఫోటో-వీడియో గ్రాఫర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### సర్పంచ్ ఎన్నికలు వద్దు..

# పంచాయతీ లెక్కలు తేల్చి... ఎన్నికలు నిర్వహించాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 14 :** గ్రామ పంచాయతీ లెక్కలు తేల్చి దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునే దాకా బుగ్గారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించ వద్దని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞాపన పత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి సి.హెచ్. మదన్ మోహన్ ను పిలుచుకొని ప్రజావాణి వేదికగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యేకంగా నిధుల దుర్వినియోగం ను పరిశీలించి చట్ట



పరమైన చర్యలు తీసుకోవాలని 2024 డిసెంబర్ 6న లోకాయుక్త జారీ చేసిన ఆర్డర్ ను, 2025 మార్చి 10న జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను కూడా పంచాయతీ అధికారులు తుంగలో త్రొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. నియమ నిబంధనలను అనుసరించి సమగ్ర విచారణ చేసి, తగు చర్యలు తీసుకుంటూ నివేదిక సమర్పించాలని 2024 సెప్టెంబర్ 11న అప్పటి అదనపు కలెక్టర్ బి.గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను కూడా భే ఖాతర్ చేశారని ఆరోపించారు సమాచార కమీషన్ ఇచ్చిన 18 ఆర్డర్లను , జిల్లా కలెక్టర్ ఆర్టీఐ ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారులు లెక్క చేయడం లేదన్నారు. లోకాయుక్త ఆర్డర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులను, జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలను, సమాచార కమీషన్ తీర్పులను కూడా ధిక్కరించి, చట్టాలను, వారి విధులను, వారి బాధ్యతలను కూడా ఉల్లంఘించిన జిల్లా, డివిజనల్, మండల పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరి మీద తమ పిర్యాదు మేరకే... పోలీస్ అధికారులతో క్రిమినల్ కేసులు నమోదు చేయించి, దుర్వినియోగమైన ప్రజా ధనం మొత్తం రికవరీ చేయాలని కోరారు.ప్రత్యేక నిఘా విభాగం అధికారుల ద్వారా బుగ్గారం ప్రజా క్షేత్రంలో%గా% బహిరంగ సభ ఏర్పాటు చేసి జి.పి. నిధుల లెక్కలు బహిర్గతం చేసి, తగు కట్టుదిట్టమైన సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీసి, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్ లో మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి 20 అంశాలతో కూడిన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల సమయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు ను ఆశ్రయించి ఎన్నికలపై స్టే ఆర్డర్ తెస్తామని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి క్షేత్రస్థాయిలో సందర్శించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 14 :** జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం,మరమ్మతులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలు,ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన, కిచెన్ షెడ్ టాయిలెట్, ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనినీ పర్యవేక్షించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మతులు చేపడుతు న్నామని,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా సంక్షేమ అధికారి ఈ పనులను పర్యవేక్షిస్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.పెండింగ్ కోర్టు కేసులపై దృష్టి సారించాలని,ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారులు ఉంటే తదుపరి



జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగుపట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.ప్రైవేట్ అంబులెన్స్లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విధానాన్ని కట్టడి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

**ప్రజావాణికి 339 దరఖాస్తులు**

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**చురకలు విలేఖరి చిగురు మామిడి జూలై 14 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో ఈరోజు చిగురుమామిడి మండల




స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నా రు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచిం చారు.కాంగ్రెస్ పార్టీ విఫల మైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి,గొల్లపల్లి, జులై 14 :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆరియూ టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం గొల్లపల్లి మండలంలోని చిల్వకూడురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియూ టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియూ సంఘం చిత్తశు ద్ధితో కృషి చేస్తుందని,భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్,సరెండర్, టిఎసిఎల్ఐ ఎఫ్, పెండింగ్ బిల్లులు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘ నాయకులు విన్నవించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చెన్న కరుణాకర్, సంది శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్రావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి,జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు భరత్‌ను సన్మానించిన ఆలయ చైర్మన్



**చురకలు విలేకరి, ధర్మపురి,జులై 14 :** ధర్మపురి పట్టణానికి చెందిన జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ సంఘనబట్ల భరత్ కు వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి బెస్ట్ ఇంటర్వ్యూ ఎవర్, బెస్ట్ డెబిట్ అవార్డు వచ్చిన సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ సోమవారం శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి స్వామివారి చిత్ర పటం అందించి సన్మానించారు.లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి,ధర్మపురి పట్టణానికి వారి సేవలు అందించాలని ట్రస్ట్ బోర్డ్ పక్షాన కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జక్కు రవీందర్ కమిటీ సభ్యులు రాపర్తి సాయి,గుడ్ల రవీందర్, స్తంభం కాడి గణేష్, బొల్లారం పోచన్న, ఒజ్జల నరేందర్, మందుల మల్లేశం పాల్గొన్నారు.

## ప్రాథమిక పశువైద్య కేంద్రంలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 14 :** మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు,పశువైద్యా అధికారిని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాయిదా వేయలేని ఈ పనిని పురుషులు ఎక్కడపడితే అక్కడ కానిచ్చేస్తున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి వర్ణణాతీతం.ప్రాథమిక పశు వైద్య కేంద్రం నిర్మించినప్పటి నుంచి కార్యాలయంలో మరుగుదొడ్లు అందుబాటులో లేక మహిళ అదికారిని తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.ప్రస్తుతానికి గ్రామ పంచాయితీలోని మరుగుదొడ్డిని వినియోగించుకుందామంటే ఆ రూమ్ కి తాళం ఎప్పుడు తీస్తారో...ఎప్పుడు వేస్తారో అర్ధం కాని పరిస్థితి ఉందని ఆ మహిళ అధికారిని చెప్పకనే చెప్పుకొచ్చారు.ఇప్పటికైనా ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలని ఆ శాఖ అధికారిని తో పాటు గ్రామస్తులు కోరుతున్న వారి ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిపోతుంది.కనీసం మహిళల అధికారిని కోసమైనా మరుగుదొడ్లు నిర్మిస్తారో.. లేదో చూడాలి మరి.

# మహిళా మణులు ఆర్థికంగా ఎదగాలి

**-మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**చురకలు విలేఖరి,జయశంకర్ భూపాలపల్లి,జులై 14 :** మహిళా శ్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం మంథని నియోజకవర్గ పరిదిలోని కాటారం,మహాదేవ పూర్, మహా ముత్తారం,పలిమెల,మల్హర్ మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ,సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బాంక్ లింకేజీ, ప్రమాద భీమా,రుణభీమా,మహిళా సంఘాలు ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు,ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ ప్రాంతంలో లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మహిళా సంఘాలు ద్వారా దాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశ్యం,లక్ష్యం మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు.36,34,751 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా 30లక్షలు,బ్యాంకు లింకేజీ 10.30 కోట్లు,69.03 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. డివిజన్ లో మొత్తం 3161 మహిళా సంఘాలలో 32070 మంది సభ్యులు న్నారని తెలిపారు.మహిళలు తలచు కుంటే చేయలేనిది ఏమి ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యా బ్యాసం వరకు అన్నింటిలో మహిళలు ముందుంటారని తెలిపారు.గత 10 సంవత్సరాల కాలంలో మహిళలలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని తెలిపారు.అవసరాన్ని బట్టి రుణాలు , వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయనున్నట్లు తెలిపారు.మీ శక్తి,యుక్తికి వాణిజ్య, వ్యాపార,ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు.మహిళా సంఘాల ద్వారా కోటి రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు .వారం రోజుల్లో మండలానికి 100 మంది మహిళలకు కుట్టు మిషన్లులో శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోను ఆదేశించారు.మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు.200లోపు ఉచిత విద్యుత్తు, 500లకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలు ద్వారా ఇందిరామహిళా శక్తి క్యాన్టీన్లు, వడ్డీలే ని రుణాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టించే పనులు, గణపురం,మహాదేవపూర్‌లో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆర్టీసీ బస్సులు ఇస్తూ ఆర్థికాభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు వివరించారు.మహిళా సాధికారితకు టీము వర్కుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆత్మహత్య చేసుకున్న 6 రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షలు చొప్పున 30 లక్షలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబి పై కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్నవి చిల్లర రాజకీయాలు

**-ఉప్పల్ రైల్వే స్టేషన్ సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 14 :** దేశంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఉప్పల్ ఆర్ఓబి సమస్య గుర్తుకు రాలేదా ...లేకపోతే కనిపించలేదా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు.ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను సోమవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి రైల్వే అధికారులతో ఉప్పల్ రైల్వే స్టేషన్, ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన పలు విషయాలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి ఉప్పల్ రైల్వేస్టేషన్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని గంగాడు కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలు,ఇబ్బందులను పరిష్కరించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు.ప్రధానంగా ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని,ఆ దిశగా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్‌కు గడువు ఉందని,అయినా కూడా వారంలోపు పనులు పూర్తిచేసే బాధ్యతతో రైల్వే అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్ఓబి నిర్మాణ పనులపై ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడడం, కేంద్ర మంత్రిపై అనవసర విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.దశాబ్దాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా రైల్వే సమస్యలు , ప్రయాణికుల కష్టాల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు.2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం రైల్వే ల అభివృద్ధి,ఆధునికరణ కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు.ఆ దిశలోనే ప్రయాణికుల కష్టాలను తీర్చడానికి ఆర్ఓబిల నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఉప్పల్ ప్రాంతం మీదుగా ప్రయాణించే వారి కష్టాలను,ప్రజల బాధలను తొలగించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ దిశగా నిర్మాణానికి అవసరమైన దాదాపు70 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వివరించారు. పనులు మందకోడిగా కొనసాగడం పట్ల ఇటీవల బండి సంజయ్ కుమార్ రైల్వే అధికారులపై తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేశారని,పనుల జాప్యానికి గల కారణాలను కూడా అడిగితెలుసుకు న్నారన్నారు.గడువులోపు ఆర్ఓబి నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టడం , కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, కరీంనగర్ ఎంపీగాపొన్నం ప్రభాకర్ పనిచేసిన సమయంలో ఉప్పల్ ఆర్ఓబి సమస్య లేదాఅని ఆయన ప్రశ్నించారు. ఆర్ఓబి పై నేడు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ శ్రేణులు ఈ విషయాన్ని గ్రహించాలని,ఆత్మ విమర్శన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్ కు ఉన్న గడువు లోపు ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అద్యక్షులు ర్యాకం శ్రీనివాస్ జిల్లా నాయకులు బండారి సుధాకర్ తుమ్మ శోభన్ బాబు భూపతి ప్రవీణ్ జెట్టి సారంగపాణి మోకెడే ప్రసాద్ చిట్టి సుందరయ్య తూర్పటి భాస్కర్ పోతిరెడ్డి శంకర్ పసునూటి రానాప్రతాప్ దండబోయిన శ్రీనివాస్ ఎగ్గోజు శ్రీనివాస్ అకినపెల్లి రవీంద్ర సముద్రాల మొగిలి తోట రాంప్రసాద్ శనిగరపు సంపత్ చేరాలా రాంబాబు చీర్స్ లచ్చన్న .రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి



**-డిప్యూటీ తశీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**

**చురకలు విలేఖరి చిగురుమామిడి జూలై 14 :** చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.మా గ్రామ వాగులోని ఇసుక అక్రమంగా తరలించ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని .మా గ్రామం కరీంనగర్ జిల్లాలో చివరి గ్రామం అవ్వడం చేత సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటూ ఉంది కావున అక్రమాదారులు ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎదెచ్చగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు కాబట్టి అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుకను తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇసుక తరలింపు వలన భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది దాని వలన వ్యవసాయంలో కూడా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి పర్యావరణ దృష్ట్యా సానుకూలంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా నవాబుపేట గ్రామ వాగుకి సరిహద్దు లు నిర్ణయించాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణి నీ గ్రామ వాసులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు పచ్చిమట్టల అజయ్ కుమార్. టీ. ఆర్ ఏం. ఎస్.ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి. బోయినీ వంశీకృష్ణ. బోయినీ హరీష్. మట్టి ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

## మొబైల్ అప్పగించిన ఎస్సై కొట్టే ప్రసాద్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** పెద్దపల్లి మండలం లోని సబితం గ్రామానికి చెందిన సుంచు సదయ్యకు ఎస్సై కొట్టె ప్రసాద్ సోమవారం సెల్ ఫోన్ ను అప్పగించారు. గత తొమ్మిది నెలల క్రితం రొంపికుంట వెళుతున్న సమయంలో జేబులో నుండి సెల్ ఫోన్ పడిపోయింది. దీంతో సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోలీసులకు దరఖాస్తు చేసుకోగా దాన్ని ట్రేస్ చేసి సెల్ ఫోన్ యజమాని అయిన సబితం మాజీ సర్పంచ్ సుంచు సదయ్య ఎస్సై కొట్టె ప్రసాద్ అప్పగించారు. తమ ఫోన్ అప్పగించిన కమాన్ పూర్ ఎస్సై మరియు పోలీసు సిబ్బందికి సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## 16 తేదీన పెద్దపల్లికి మంత్రుల రాక..

**-సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రాష్ట్ర మంత్రులు ఈనెల 16న రానున్నారు.ఇందులో పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వర్ రావు జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు ఇతర నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.